క్లుప్తంగా

'కంటి వెలుగు' ప్రారంభం

తిరుమలాయపాలెం: మండలంలోని హైదర్ సాయిపేట గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని మండల ఎంపీపీ బోడ మంగీలాల్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడి..శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జయరాం, పీహెచ్‌సీ డాక్టర్ రామారావు, సర్పంచ్ మట్టా కరుణశ్రీ, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

'త్రివేణి' విద్యార్థులకు అభినందనలు

ఖమ్మం సహకారనగర్: పదో తరగతి, టీఎస్ ఆర్జేసీ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన త్రివేణి పాఠశాల విద్యార్థులను అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్, డీఈఓ ఈ.సోమశేఖర శర్మ అభినందించారు. బుధవారం అదనపు కలెక్టర్, డీఈఓను వేర్వేరుగా కలిసిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. త్రివేణి విద్యాసంస్థల అధినేత గొల్లపూడి వీరేంద్రచౌదరి, కృష్ణవేణి విద్యాసంస్థల అధినేత వై.వెంకటేశ్వరరావు, సీఈఓ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వివిధ విభాగాల ఇన్‌చార్జ్‌లు ముస్తఫా, అశోక్, చార్లెస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

కూసుమంచి: మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో బుధవారం కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యాన బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ తోడేటి మల్లికార్జున్ మాట్లాడారు. బాల్య వివాహాలకు పాల్పడితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్ జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేత

ఖమ్మంఅర్బన్: నగరంలోని 12వ డివిజన్ వరదయ్యనగర్‌లో సమ్మర్ క్యాంప్‌లో భాగంగా ఇస్కాన్ ఆధ్వర్యాన భగవద్గీత శ్లోకములు, నైతిక విద్య, యోగా, డ్రాయింగ్ తరగతులు నిర్వహించారు. బుధవారం ముగింపు సభలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్‌శర్మ పాల్గొని విద్యార్థులకు గుర్తింపు (సర్టిఫికెట్లు) పత్రాలు అందజేశారు. అనంతరం ఇస్కాన్ సంస్థ చేసే కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శైలేంద్ర, విష్ణుస్వామి, ప్రభు, లలిత, రామయ్య, గోస్వామి ప్రభు, దండ్, సాత్విక్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణాలకు వితరణలు



విరాళం అందిస్తున్న రాజానాయక్

ఖమ్మంఅర్బన్,రఘునాథపాలెం: నగరంలోని 4వ డివిజన్ కైకొండాయిగూడెం క్రాస్‌రోడ్డులో శ్రీఆంజనేయ, శ్రీమహాలక్ష్మమ్మ, శ్రీముత్యాలమ్మ అమ్మవార్ల దేవాలయ పునఃనిర్మాణానికి కైకొండాయిగూడెంకు చెందిన బూక్యా రాజానాయక్, సుమలత దంపతులు రూ.10,116లు విరాళం అందించారు. రఘునాథపాలెం మండలం లచ్చిరాంతండాలో నూతనంగా నిర్మిస్తున్న బొడ్రాయి, ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణానికి జెడ్పీటీసీ మాలోత్ ప్రియాంక తన తండ్రి, ఉప్పాయిగూడెం రాజానాయక్ ద్వారా రూ.10,116లు విరాళంగా అందించారు.

'ప్రజా గర్జన'కు 300 బస్సులు

ఖమ్మంమయూరిసెంటర్: కొత్తగూడెంలో జూన్ 4న సీపీఐ ఆధ్వర్యాన జరగనున్న ప్రజాగర్జన సభకు ఖమ్మం జిల్లా నుంచి 300 బస్సులు, పెద్ద సంఖ్యలో ఇతర వాహనాల ద్వారా ప్రజలు తరలనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. ప్రజాగర్జన సభ ఖమ్మం నగరంలో బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 25 నుంచి 30వ తేదీ వరకు ఇంటింటి ప్రచారం నిర్వహించాలని ఈ సందర్భంగా సభలు, సమావేశాలు నిర్వహించి ప్రజలను కార్మోన్ముఖులను చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఎస్.కె.జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యుడు మహ్మద్ సలాం, కార్పొరేటర్ చామకూరి వెంకన్న, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, యానాలి సాంబశివరెడ్డి, సైదా, మోహన్‌రావు, జ్వాలా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కస్టడీ
వినోద	విరూపాక్ష
సాయిరాం	ఫాస్ట్ ఎక్స్
ఆదిత్య	ఉగ్రం
శ్రీనివాస	అన్ని మంచి శకునములే
సుందర్	ది కేరళ స్టోరీ

- ఖమ్మంగాంధీచౌక్

హరిత సన్నద్ధం!

జూన్‌లో నాటేందుకు ఏడు లక్షల మొక్కలు సిద్ధం..

- అందుబాటులో 30 రకాల మొక్కలు
- ఈసారి ఇంటికి మూడు మొక్కలే..
- ప్రతి పంచాయతీకి వెయ్యి టేకు మొక్కల చొప్పున పంపిణీ
- నర్సరీలన్నీ కళకళలాడుతున్న వైనం





నర్సరీలో పెంచుతున్న మొక్కలు (ఇన్‌సెట్) నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ విద్యాచందన

తొమ్మిదో విడత హరితహార కార్యక్రమానికి అధికార యంత్రాంగం సన్నద్ధం అవుతోంది. తెలంగాణ ప్రభుత్వం హరితహారం కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ప్రతీ ఏడాది గ్రామాల్లోని ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం, పెంచడం వంటి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఓ వైపు నర్సరీలు మరోవైపు పల్లెప్రకృతి, బృహత్ వనాలు వంటి పేరుతో మొక్కలు పెంచుతూ ప్రకృతికి అద్దం పోస్తున్నారు. అంతేకాక ఇంటింటికి ఆరు మొక్కలు చొప్పున పంపిణీ చేస్తూ గ్రామాల్లో పచ్చదనాన్ని మెరుగుపరుస్తున్నారు. అయితే ఈ ఏడు ఇంటికి మూడు మొక్కల చొప్పున అందజేయనుండగా.. ప్రతీ పంచాయతీల్లో వెయ్యి టేకు మొక్కలు పెంచడమే లక్ష్యంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.

రఘునాథపాలెం: మండలంలోని 40 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకంలో భాగంగా జూన్ మొదటి వారంలో 7.76 లక్షల మొక్కలు నాటేందుకు అధికారులు సిద్ధం చేశారు. గత ఏడాది 1.44 లక్షల మొక్కలు నాటగా.. 1.38 లక్షల మొక్కలు బతికినట్లు అధికారులు లెక్కలు చూపిస్తున్నారు. ఈ ఏడాది నర్సరీల్లో 3.45 లక్షల మొక్కలు పెంపకం చేపట్టగా కన్జర్వేషన్ గత ఏడాది మిగిలిన మొక్కలు 1.46లక్షల వరకు ఉన్నాయి. ఇలా

మొక్కలు నాటే ప్రాంతాలివే..

మొక్కలు నాటేందుకు ముందుగానే స్థలాలను గుర్తించాలని ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేయడంతో పంచాయతీల వారిగా సిద్ధం చేస్తున్నారు. గ్రామాల్లో మొక్కలు నాటేందుకు ప్రభుత్వ కార్యాలయాల ఆవరణాలైన బడి, అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రం, పశు వైద్యశాలలు, కమ్యూనిటీ హాళ్లు, చెరువు, కాల్వ కట్టలు, ప్రభుత్వ ఖాళీ ప్రదేశాలు వంటి వాటిలో మొక్కలు నాటనున్నారు.

మొత్తంగా 7 లక్షలకు పైగానే మొక్కలు పెంచినట్లు అధికారుల అంచనా.

30 రకాలపైగా మొక్కలు..

గతంలో ఉన్న వాటితో పాటు ఈ ఏడాది నర్సరీల్లో 30 రకాలు మొక్కలను పెంచుతున్నారు. వాటిలో నీడ, పండ్లు, కలప, పూలు, వేప, గానుగ, ఆడవి బాదం, తంగేడు, మామిడి, కరివేప, చింత, టేకు, నేరుడు, జామ, కర్పూర తదితర రకాల మొక్కలను నాటేందుకు సిద్ధం చేశారు.

ఇంటికి మూడు మొక్కలే..

ఈ దఫా హరితహారంలో ఇంటికి మూడు మొక్కలు పంపిణీ చేయనున్నారు. గతంలో ఇంటికి ఆరు మొక్కలు చొప్పున పంపిణీ చేయగా.. ఈ ఏడు మామిడి, కరివేపాకు, పూల మొక్క వంటి మొక్కలను అందజేయనున్నారు. దీనికోసం అధికారులు ఇళ్ల వివరాలను సేకరించి సిద్ధం చేశారు.

వెయ్యి టేకు మొక్కలు నాటడమే లక్ష్యం..

గ్రామాల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా టేకు మొక్కలు నాటించేందుకు కలెక్టర్ సూచనల మేరకు ప్రణాళికలను సిద్ధం చేశారు. వ్యవసాయ శాఖ, గ్రామ పంచాయతీల సంయుక్త ఆధ్వర్యాన టేకు మొక్కలను గుర్తించిన ప్రాంతాల్లో నాటించి రక్షించాల్సి ఉంది.

ఏపుగా పెరిగిన మొక్కలు..

ఓ వైపు ఎండల ప్రభావం తీవ్రంగా ఉన్నప్పటికీ నర్సరీల్లో మొక్కలకు నీడ పట్టాలు కప్పి నిత్యం నీటిని అందిస్తూ ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టారు. దీంతో చాలా నర్సరీల్లోని మొక్కలు ఏపుగా పెరిగి పచ్చగా కళకళలాడుతున్నాయి. నిత్యం అధికారులు గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించి సూచనలు చేయడంతో పల్లెప్రకృతి, బృహత్ వనాల్లో మొక్కలు పచ్చదనంతో ఆహ్లాదకరంగా కనిపిస్తున్నాయి.

మొక్కలు సిద్ధం చేశాం..



జూన్ మొదటి వారంలో మొక్కలు నాటేందుకు మండలంలోని అన్ని పంచాయతీల నర్సరీల్లో సిద్ధం చేశాం. ఎప్పటికప్పుడు కార్యదర్శులను అప్రమత్తం చేస్తూ మండలంలో ఉండటం రక్షణ చర్యలు చేపట్టడంతో మొత్తం 7 లక్షలకు పైగా మొక్కలు రెడీగా ఉన్నాయి.

– రామకృష్ణ, ఎంపీడీఓ, రఘునాథపాలెం

వేసవిలోనూ రక్షించాం..



మండే వేసవిలో నీడ పట్టాలు ఏర్పాటు చేసి సాధ్యమైనంత వరకు అన్ని రకాల మొక్కలు చనిపోకుండా కాపాడాం. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, ఉపాధి హామీ కూలీలతో మొక్కలకు రక్షణ చర్యలు చేపట్టగా అవి బాగా పెరిగాయి.

– వెంకటేశ్వరరావు, కార్యదర్శి, బూడిదంపాడు

వనంగా మారింది..



గ్రామంలోని దేవాలయానికి ఎదురుగా ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనంలో రెండు వేలకు పైగా మొక్కలు పెంచాం. దీంతో చూడడానికి వన్యప్రాంతి అడవిని తలపిస్తోంది. ఈ ఏడాది కూడా 20 వేల మొక్కలు నాటడానికి ఖాళీ ప్రదేశాలను గుర్తించాం.

– మంటం రామారావు, సర్పంచ్, చింతగుర్తి

వెదజల్లే పద్ధతితో అధిక దిగుబడి

నేలకొండపల్లి: రైతులు వెదజల్లే పద్ధతితో సాగు చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చని కూసుమంచి ఏడీఏ ఎస్.విజయచంద్ర సూచించారు. బుధవారం మండలంలోని రాజేశ్వరపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యాన సబ్సిడీపై జీలుగులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వెదజల్లడం వలన ఎరువుల వాడకం తగ్గింది.. పచ్చిరొట్ట ఎరువులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య, మండల వ్యవసాయాధికారి కె.అరుణ, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు శాఖమూరి సతీష్, సొసైటీ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, సర్పం



జీలుగులు పంపిణీ చేస్తున్న ఏడీఏ విజయచంద్ర

చ్ సీఈఓ వీరబాబు, ఎంపీటీసీ చంద్రమ్మ, రైతులు పాల్గొన్నారు.

ఏఎస్సైగా పదోన్నతి..



రామదాసు

నేలకొండపల్లి: మండలంలోని మంగాపురంతండాకు చెందిన తేజావత్ రామదాసుకు అదనపు ఎస్సైగా బుధవారం పదోన్నతి లభించింది. 1991లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా, 2005లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా, 2014లో డీఎస్పీగా, ప్రస్తుతం హైదరాబాద్ తెలంగాణ అసెంబ్లీ వద్ద విధులు నిర్వహిస్తున్నారు. తాజాగా అదనపు ఎస్పీగా పదోన్నతి లభించడంతో గ్రామ సర్పంచ్ భూక్యా సుధాకర్‌తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

రామోజీ రమేష్‌కు అభినందనలు

ఖమ్మంక్రైం: అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందిన ట్రాఫిక్ ఏసీపీ రామోజీ రమేష్‌కు బుధవారం ట్రాఫిక్ సీఐ అంజలి, అశోక్, నవీన్, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

సమన్వయంతో పని చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ సునీత

కామేపల్లి(కారేపల్లి): మండల అభివృద్ధే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ బానోత్ సునీత అన్నారు. బుధవారం కామేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా అన్ని శాఖల పనితీరుపై సమీక్షించారు. ప్రతీ పంచాయతీల్లో సీసీ రోడ్ల నిర్మాణం, హౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రూ. 43 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఎంపీడీ జీపీ సత్యనారాయణ, వైస్ ఎంపీపీ అజ్మీర సునీత, ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు తుక్కయ్య, మాలోత్ శంకర్, గుగులోతు దస్రునాయక్, సర్పంచ్‌లు మూడ్ దుర్గాజ్యోతి, కిన్నెర నాగయ్య, బి.కాంతమ్మ, ఎల్.భీమా, బి.రవి, బి.అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

జూన్ కల్లా పనులు పూర్తవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ వెంకటరాజు

నేలకొండపల్లి: ఉపాధి హామీ పథకం పనులకు ఒకరికి బదులు మరొకరు కూలీలు వచ్చినట్లు తెలిస్తే.. పంచాయతీ కార్యదర్శి, క్షేత్రసహాయకుడిని చర్యలు తీసుకోవడంతో పాటు సస్పెండ్ చేస్తామని ఏపీడీ పి.వెంకటరాజు హెచ్చరించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకం కింద 80 చెరువుల్లో చేస్తున్న పూడిక పనులను జూన్ నెలకల్లా పూర్తి చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు రూ.9.50 లక్షల నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. జిల్లాలో 87.97 లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ కె.జమలారెడ్డి, మండల పంచాయతీ అధికారి సీహెచ్.శివ, ఈజీఎస్ ఏపీఓ ఆర్.సునీత, ఈసీ శేష గిరిరావు తదితరులు పాల్గొన్నారు.

నియామకం



సత్యనారాయణ రెడ్డి

ఖమ్మంవ్యవసాయం: తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 327 రాష్ట్ర కమిటీలో జిల్లాకు ప్రాధాన్యం లభించింది. ప్రస్తుతం సంఘం ఖమ్మం రీజనల్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న మందపాటి సత్యనారాయణరెడ్డిని ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ బుధవారం రాష్ట్ర కమిటీ నుంచి లేఖ పంపించారు. అంతేకాక ఆయనను కార్యదర్శిగా జిల్లాకు చెందిన ఎ.రవికుమార్, కార్యనిర్వాహక కార్యదర్శిగా వల్లాల యుగంధర్‌లకు కూడా లేఖలు పంపించారు. ఇటీవల హన్మకొండ యూనియన్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నిక అధికారిగా వ్యవహరించిన పి.రాజిరెడ్డి పలువురి నియామక పత్రాలను పంపించారు. వీరి నియామకం పట్ల ఈ సందర్భంగా సంఘం రీజనల్, జిల్లా సంఘాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

ప్రజలు మాయ మాటలు నమ్మరు..

రఘునాథపాలెం: ఖమ్మం ప్రజలు చైతన్యవంతులు.. వారు ఎవరి మాయమాటలు నమ్మరని, అభివృద్ధి కాముకులైన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ రే పట్టం కడతారని రఘునాథపాలెం మండల బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పేర్కొన్నారు. బుధవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడారు. సమావేశంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభివృద్ధిపై ఇప్పుడు విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. మంత్రిపై పొంగులేటి పోటీ చేసే ధైర్యంలేక ఏ ప్రాంతాలు గా ఉన్న గ్రామాల్లో పర్యటన వాతావరణం నెలకొల్పుతున్నారని ఆరోపించారు. మండలంలో అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు అజ్మీర వీరు



మాట్లాడుతున్న నాయకులు, ప్రజా ప్రతినిధులు

నాయక్, మద్దినేని వెంకటరమణ, మందడపు సుధాకర్, గుత్తా రవి, మాదంశెట్టి హరిప్రసాద్, మెంటం రామారావు, చిన్ని కోటేశ్వరరావు, కుర్రా భాస్కర్‌రావు మాట్లాడారు.. నాయకులు తాతా వెంకటేశ్వర్లు, జాబోతు సూర్య, గుత్తా రవి, ధనయ్య, బండినాగేశ్వరరావు, చిన్న, అమరేసింగ్, తారాచంద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నేలకొండపల్లి: మండలంలోని సుర్దేపల్లి శ్రీ కృష్ణ గౌరెల్ల పెంపకందారుల సహకార సంఘం నూతన పాలకవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. సొసైటీలో మొత్తం 9 డైరెక్టర్లకు గాను 14 మంది పోటీ చేయడంతో పోలింగ్ నిర్వహించి గెలిచిన డైరెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పచ్చిపాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా వై.కోటేశ్వరరావు, కార్యదర్శిగా పి.వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి నర్సప్ప ప్రకటించారు. అనంతరం పలు తీర్మానాలు ఆమోదించారు.

తెలంగాణలో బీజేపీ గెలుపు ఖాయం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీజేపీ గెలుపు ఖాయమని మాజీ ఎమ్మెల్సీ, తమిళనాడు రాష్ట్ర సహ ఇన్‌చార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం స్టేషన్‌రోడ్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ హయాంలో దేశం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతుందని.. తెలంగాణలో బీఆర్‌ఎస్ మంత్రులు, నాయకులు ఆ పార్టీ నుంచి వీడి ఒకరిపై ఒకరు విమర్శించుకోవడం దురదృష్టకరమన్నారు. ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ఈ నెల 27న ఖమ్మంలో నిర్వహించే నిరుద్యోగ మార్చ్‌ను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఖమ్మంలో మరోసారి మోదీ సర్కార్, ఈసారి తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అనే వాల్ రైటింగ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సమావేశంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, జిల్లా ఇన్‌చార్జ్ రమేష్, రాష్ట్ర నాయకులు గెంటెల విద్యాసాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు రుద్రప్రదీప్, శ్యామ్ రాథోడ్, నంబూరి రామలింగేశ్వరరావు, దేవకి వాసుదేవరావు, డాక్టర్ శీలం పాపారావుతో పాటు అల్లిక అంజయ్య, మనుమర్తి సతీష్, జ్వాలా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్లు కొనే విత్తనాలే ఇప్పించండి

నేలకొండపల్లి: మిల్లర్లు ఏ రకం కొనుగోలు చేస్తారో అదే రకం విత్తనాలను రైతులకు ఇప్పించాలని రైతులు కూసుమంచి ఏడీఏ విజయచంద్ర దృష్టికి తమ గోడును వెలిబుచ్చారు. మండలంలోని రాజేశ్వరపురంలో బుధవారం అవగాహన సదస్సుకు హాజరైన ఏడీఏను రైతులు వేడుకోగ మిల్లర్ దోపిడీ లపై సొసైటీ డైరెక్టర్ చండ్ర రంగయ్య అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యం మిల్లుల వద్దకు తీసుకురాగానే.. నూకపేరుతో తిప్పి పంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 కిలోల వరకు తరుగు తీస్తేనే ధాన్యాన్ని దించుకుంటున్నారని వాపోయారు. మిల్లర్లు కొనుగోలు చేసే రకాన్ని వ్యవసాయాధికారులు చెప్పే అదే రకాన్ని సాగు చేసుకుంటామని, మిల్లర్లు తీసుకోని వెరైటీలను కట్టడి చేయాలని రైతులు కోరారు. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఏడీఏతో పాటు మండల వ్యవసాయాధికారి కె.అరుణ పేర్కొన్నారు.

దూదేకులను బీసీ–ఈలో చేర్చాలి



మాట్లాడుతున్న సయ్యద్ భాషా

ఖమ్మం మామిళ్లగూడెం: దూదేకులను బీసీ–బీ నుంచి బీసీ–ఈలో చేర్చాలని నూర్‌బాషా, దూదేకుల, ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ భాషా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఖమ్మంలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ–ఈలో కలపకపోవడం వల్ల నాలుగు శాతం రిజర్వేషన్ కోల్పోవాల్సి వస్తుందని, నామినేటెడ్ పదవుల్లో దామాషా ప్రకారం దూదేకులకు రావాల్సిన వాటా ఇవ్వాలన్నారు. వక్ఫ్‌బోర్డు, ఉర్దూ అకాడమీ, మైనారిటీ ఫైనాన్స్‌లో దూదేకులకు భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ లాల్‌జాన్‌పాషా, మహిళా అధ్యక్షురాలు షేక్ జానిబేగం, సీనియర్ నాయకులు షేక్ సైదులు, రహీంపాషా, డాక్టర్ రహీం, సైదులు, షేక్ లాలు, జిల్లా మహిళా అధ్యక్షురాలు షేక్ సకీనాబీ తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న దుర్గాప్రసాద్, నాగేశ్వరరావు

ఖమ్మంసహకారనగర్/ కూసుమంచి: మండలంలోని ముత్యాలగూడెం, గంగబండతండా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వడిత్య లాల్‌సింగ్, పేరెల్లి లక్ష్మి ఇటీవల మృతిచెందగా.. వారి కుటుంబాలకు పార్టీ నుంచి మంజూరైన బీమా చెక్కులను బుధవారం అందజేశారు. ఖమ్మంలోని సంజీవరెడ్డి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో మృతుల కుటుంబసభ్యులకు డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు ఒక్కొక్కరికి రూ.2లక్షల చొప్పున చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించామని... ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, మద్ది వీరారెడ్డి, ముత్యాలగూడెం, తురకగూడెం సర్పంచ్‌లు బొల్లికొండ శ్రీనివాస్, కేతినేని వేణుతో పాటు మంకెన వాసు దాసరి వెంకన్న పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులను రోజూ పర్యవేక్షించాలి



అధికారులకు సూచనలు చేస్తున్న కమిషనర్

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో ప్రతి డివిజన్‌లో పారిశుద్ధ్య పనుల నిర్వహణను పర్యవేక్షిస్తున్న టౌన్‌సెట్ల పరిధిలో ప్రతి రోజు పరిశీలించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లను కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం నగరంలోని 23వ డివిజన్‌లో నిర్మాణంలో ఉన్న పార్కు, పలు డివిజన్లలో టాయిలెట్లను కమిషనర్ సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్కు పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే టాయిలెట్లలో హ్యాండ్‌వాష్‌తో పాటు అద్దం, లైటింగ్ సౌకర్యాలు కల్పించి పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లపై చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరిని ఆదేశించారు. డీఈ నవ్యజ్యోతి, శానిటరీ ఏఈ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు

ఖమ్మం సహకారనగర్: ఐసీడీఎస్ సూపర్‌వైజర్లకు జిల్లాలోని పలువొట్ల బూత్ ఆఫీసర్(బీఎల్ఓ)లుగా నియమించారని, ఆ విధుల నుంచి మినహాయింపునివ్వాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అఫ్జల్‌హసన్ కలెక్టర్ వీపీ గౌతమ్‌ను కోరారు. బుధవారం కలెక్టర్‌ను కలిసి విన్నవించగా సానుకూలంగా స్పందించారన్నారు. బీఎల్ఓ డ్యూటీలు రద్దు చేస్తూ లిఖితపూర్వక ఆదేశాలు ఇవ్వాలని అఫ్జల్‌హసన్ తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్‌ను కలిసి ఐసీడీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు రేషన్ షాపుల నుంచి బియ్యాన్ని అంగన్‌వాడీ సెంటర్లకు ట్రక్కుల్లో సరఫరా చేయడం సమస్యగా మారిందని సమస్యను పరిష్కరించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నందగిరి శ్రీను, రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ప్రసాద్‌రావు, నాయకులు ఎండీ.మజీద్, షాకీర్, ఐసీడీఎస్ ఫోరమ్ బాధ్యులు కళ్యాణ, ఎండీ.మజీద్, శివరామకృష్ణ, సర్వే అండ్ ల్యాండ్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, మురళి, టౌన్ బాధ్యులు వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించాలి..


నేలకొండపల్లి: ఉపాధి పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు ఎర్రా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం ఎంపీడీఓకు వినతిపత్రం అందించారు. కూలీలకు ఉచితంగా తాగునీరు, సరైన వసతులు కల్పించాలని ఆయన కోరారు. సంఘం నాయకులు కే.వీ.రెడ్డి, దుగ్గి వెంకటేశ్వర్లు, పుల్లయ్య, మన్నంగి లక్ష్మి, మల్లేశ్వరరావు, గోవింద్, సైదమ్మ, పెరుమాళ్ల మధు, బి.ఆంజనేయులు పాల్గొన్నారు.

ఏజీపీ పోస్టును భర్తీ చేయాలి

ఖమ్మం లీగల్: గత పదేళ్ల నుంచి ఖమ్మం జిల్లా కోర్టులో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ) పోస్టును భర్తీ చేయాలని, అలాగే తెలంగాణ కోర్ట్ ఫీస్ అండ్ సూట్స్ వాల్యుయేషన్ యాక్ట్ 1956ను సవరించి అందులో కొంత మొత్తాన్ని న్యాయవాదుల సంక్షేమానికి వినియోగించాలని ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యుడు తాళ్లూరి దిలీప్ కోరారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో పాటు లా సెక్రటరీ నర్సింగ్‌రావును సెక్రటేరియట్‌లోని వారి కార్యాలయాల్లో కలిసి వినతి పత్రాలు సమర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కొత్తగా ఎస్‌టీఓ ఆయన న్యాయవాదులకు ఇన్సూరెన్స్ కార్డ్స్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినందుకు వినోద్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా గిరిప్రసాద్ వర్ధంతి

ఖమ్మంమయూరిసెంటర్/కూసుమంచి: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, సీపీఐ నేత నల్లమల గిరిప్రసాద్ 26వ వర్ధంతి వేడుకలను బుధవారం నగరంలోని సీపీఐ కార్యాలయం, కూసుమంచి మండలం గైగోళ్లపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గిరిప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ కార్యాలయంలో గిరిప్రసాద్ విగ్రహం వద్ద పార్టీ పతకాన్ని జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఆవిష్కరించారు.. సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు మాట్లాడారు. రైతాంగ సాయుధ పోరాటంలో గిరిప్రసాద్ వీరోచితంగా పోరాడారని..స్మరించారు. సీపీఐ కార్యాలయంలో మహ్మద్ సలాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్‌కె.జానిమియా, యర్రా బాబుతో పాటు పోటు



కూసుమంచి: నివాళులర్పిస్తున్న నాయకులు

కళావతి, చామకూరి వెంకన్న, మేకల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే గైగోళ్లపల్లిలో పార్టీ మండల కార్యదర్శి భూక్యా నర్సింహా, జిల్లా సహాయ కార్యదర్శి గుండెపొంగు ఉపేందర్, నాయకులు జిల్లా లింగయ్య, సంగబుట్టు ఉపేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.